W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

2-3-2025



05

# పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

భద్రాద్రి కొత్తగూడెం , మార్చి 01 మహా: జిల్లా వ్యాప్తంగా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలు అయినా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పంచాయతీ, నీటిపారుదల మరియు రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించారు.

# పాలేరు అభివృద్ధికి మరో మైలురాయి

- 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు
- రూ.45.50 కోట్ల వ్యయంతో భవిష్యత్ వైద్య సేవలకు బలమైన బాట
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కృషితో జీవో విడుదల
- పాలేరు ప్రజల్లో ఆనందోత్సాహం



03

# పొన్నెకల్‌లో విషాదం

- ప్రేమించి మోసం చేసిన ప్రియుడు - ప్రాణాలు తీసుకున్న ప్రేమికురాలు
- నూతన పెళ్లి వార్తతో కన్నీరు మిగిల్చిన విషాదాంతం
- ఆత్మహత్యకు దారితీసిన అవిశ్వాసం - సమాజం కళ్లుతెరవాల్సిన సమయం
- ప్రేమ అంటే బాధ్యతా? లేక వినోదమా?



04



# రైతుల ఆశలకి నిధులు

## ఖమ్మం పంట పొలాలకు కొత్త జీవం

ఖమ్మం, మహా: అభివృద్ధి ఊపందుకుంటోంది... రైతు సమృద్ధి వైపు ఖమ్మం మరో గొప్ప అడుగు వేస్తోంది. వ్యవసాయ ఆధారిత ఈ ప్రాంతం ఇప్పుడు ముంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌తో కొత్త మార్గాన్ని దిశగా సాగుతోంది. నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ఖమ్మం రైతులకు ఈ ప్రాజెక్ట్ జీవితాంతం లాభం చేకూర్చనుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయడంతో పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి.



02

# రైతుల ఆశలకి నిధులు

## ఖమ్మం పంట పొలాలకు కొత్త జీవం

### ముంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పరిశీలించిన తుమ్మల

### రైతుల త్యాగాన్ని ప్రశంసించిన మంత్రి



**ఖమ్మం-మహా:** అభివృద్ధి ఊపందుకుంటోంది... రైతు సమృద్ధి వైపు ఖమ్మం మరో గొప్ప అడుగు వేస్తోంది. వ్యవసాయ ఆధారిత ఈ ప్రాంతం ఇప్పుడు ముంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌తో కొత్త మార్గాన్ని దిశగా సాగుతోంది. నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ఖమ్మం రైతులకు ఈ ప్రాజెక్ట్ జీవితాంతం లాభం చేకూర్చనుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయడంతో పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. తాజాగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మల్లేపల్లి వద్ద పైప్‌లైన్ పనులను పరిశీలిస్తూ, ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల గిరిజన రైతులు, పంట పండించే రైతన్నలు కృషి విప్లవాన్ని సృష్టించబోతున్నారు.

### ప్రాజెక్ట్ వేగవంతం - నాణ్యతకు ప్రాధాన్యత

రఘునాథపాలెం మండలం మల్లేపల్లి వద్ద పైప్‌లైన్ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల, ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### రైతుల త్యాగం .. అభివృద్ధికి మార్గదర్శకం

"రైతులు భూములు ఇచ్చి అభివృద్ధికి సహకరించడం గొప్ప విషయం. వారి త్యాగానికి న్యాయం చేయడం మన బాధ్యత," అని మంత్రి అన్నారు. రైతుల సహకారంతోనే ఇలాంటి ప్రాజెక్టులు విజయవంతం అవుతాయని తెలిపారు.

### సీఎం, ఇరిగేషన్ మంత్రుల అపూర్వ సహకారం

ప్రాజెక్ట్‌కు నిధుల కొరత లేకుండా సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించారని మంత్రి తెలిపారు. ఖమ్మం అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుండుతుందని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు.

### ఉగాది నాటికి లిఫ్ట్ ఇరిగేషన్

మరింత వేగంగా పూర్తి చేసి ఉగాది నాటికి ముంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవం చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. రైతులకు నిరంతర నీటి సరఫరా అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

### ఆర్థికాభివృద్ధికి ఉద్యాన పంటలు

గిరిజన రైతులు, ఇతర ప్రాంతాల్లోని రైతులు లాభదాయక పంటల సాగుపై దృష్టిపెట్టాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు, కూరగాయల సాగుతో పాటు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు.

### ప్రాజెక్ట్ విజయవంతం

పైప్‌లైన్ పనులను పూర్తి చేయడంలో రైతులు పూర్తి సహకారం అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. "ఈ ప్రాజెక్ట్ రైతులకు వరం. ఇది పూర్తయితే ఖమ్మం వ్యవసాయ రంగంలో మహత్తర మార్పులు వస్తాయి," అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ముంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఖమ్మం జిల్లా రైతులకు వ్యవసాయ భవిష్యత్తులో ఆశాజ్యోతి వెలుగనుంది. ఇది అభివృద్ధికి మరో అద్భుతమైన ఉదాహరణగా నిలవనుంది.



## జలబిందెల ప్రదర్శన

**నేలకొండపల్లి, మార్చి 1 మహా:** మండల కేంద్రంలోని శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా భక్తులు గ్రామంలో జలబిందెల ప్రదర్శన నిర్వహించారు. దేవాలయం లో సురమాంబ దేవి, ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి దేవాలయాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘం పెద్దలు, మహిళలు జలబిందెల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కంఠమహేశ్వరస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పోశం

**కూసుమంచి , మార్చి 1,మహా:** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రం యోగ నంద ఫంక్షన్ హాల్ నందు సీఐటియూ ( సిడబ్ల్యూఎఫ్ఐ) మండల మహాసభలు నిర్వహించి నూతన కమిటీలు వేయడం జరిగింది. ఇందులో భాగంగా కుసుమంచి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గా



ఏకగ్రీవంగా ఎన్నికైన పోశం నాగార్జున వ్యక్తం చేసిన సిఐటియు నాయకులు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రతిష్ట



**కారేపల్లి, మహా:** మండల కేంద్రమైన కారేపల్లిలో ప్రజల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా స్వామి వారి విగ్రహ ప్రతిష్టల సందర్భంగా శనివారం మహా మృత్యుంజయ హోమంతో పాటు అష్టలక్ష్మి కుంకుమార్చన పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలను ప్రముఖ పురోహితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో మంగళ వాయి ద్యాలతో ఉపనిషత్ పారాయణములు శ్రీ విశ్వకర్మ, పురుష సూక్త, శ్రీ సూక్త, విష్ణుసూక్త హవనములు తో పాటు సాయంత్రం స్వామివార్ల విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలలో తుమ్మోజు రామమూర్తి-ధనలక్ష్మి,వేములూరి కోటాచారి-సుజాత,పోలోజు నరసయ్య చారి-కమలమ్మ, అబ్బనపురి వెంకటేశ్వర్లు- విజయ,తాటికొండ వెంకటాచారి-సత్యవతి దంపతులు పీటలపై కూర్చొని హోమాలతో పాటు పలు పూజ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరుకానున్న పలువురు ప్రముఖులు**

కాలజ్ఞాన ప్రదాత శ్రీ పోతులూరి గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాలకు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్,మాజీ శాసనసభ స్పీకర్,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటాచారి,రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వేములవాడ మదన్మోహన్,చోల్లేటి కృష్ణమాచారితో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొంటారని దేవాలయ కమిటీ నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి,వేములూరి కోటా చారి తెలిపారు.మార్చి 2న సింగరేణి గ్రామంలో వైభవంగా నిర్వహించే శ్రీ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్టలకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో తరించి తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా వారు కోరారు.

FOLLOW: @ANNTELUGU
2-3-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం



# పాలేరు అభివృద్ధికి మరో మైలురాయి

## 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు

| రూ.45.50 కోట్ల వ్యయంతో భవిష్యత్ వైద్య సేవలకు బలమైన బాట | మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కృషితో జీవో విడుదల | పాలేరు ప్రజల్లో ఆనందోత్సాహం |
|---|---|---|

**పాలేరు - మహా:** పాలేరు అభివృద్ధి మరో కీలక ఘట్టాన్ని దాటింది. నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ, అభి వృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవతో ఇప్పుడు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైంది. ఫిబ్రవరి 24న ప్రభుత్వం విడుదల చేసిన జీవో ద్వారా ఈ ఆసుపత్రికి అనుమతులు లభిం చాయి. దీని నిర్మాణానికి రూ. 45.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆసుపత్రి ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకు చిన్నచిన్న చికిత్సలకే ఖమ్మం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇకపై ఆ అవసరం తగ్గి, అత్యవసర వైద్య సేవలు స్థానికంగా లభించేలా మారింది. పాలేరు ప్రజల దీర్ఘకాలిక స్వప్నం నెరవేరిన ఈ తరుణంలో, కొత్త ఆసుపత్రి ప్రాధాన్యత మరింత పెరిగింది.

### అభివృద్ధి పరుగులు తీస్తున్న పాలేరు

గత పదిహేనుమాసాల కాలంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నది. విద్యా, వైద్య రంగాల్లో సమతుల అభివృద్ధి లక్ష్యంగా మంత్రి పొంగులేటి ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాల, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆలయాల అభివృద్ధికి నిధుల కేటాయింపు వంటి అనేక ముందడుగులు తీసుకున్నారు. ఇప్పుడు 100 పడకల ఆసుపత్రి మంజూరుతో వైద్య రంగంలో కొత్త ఒరవడి నెలకొంది. కూసుమంచి ప్రధాన కేంద్రంగా ఏర్పాటు కానున్న ఈ ఆసుపత్రి, నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నది. ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య విభాగాలు, అత్యాధునిక పరికరాలు, అత్యుత్తమ వైద్య సిబ్బంది నియామకం జరుగనున్నాయి. దీని ద్వారా పాలేరు వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పు తెచ్చేందుకు వీలవుతోంది.

### పాలేరు ప్రజల సంతోషం

100 పడకల ఆసుపత్రి మంజూరుతో పాలేరు ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ హాస్పిటల్ నేటికి మంజూరైనందుకు వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రాబోతున్నాయని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాలేరు ప్రజల ఆరోగ్య భద్రతను మరింత మెరుగుపరిచే ఈ ఆసుపత్రి, సమీప గ్రామాల ప్రజలకు కూడా ఉపయోగపడనుంది. అత్యవసర వైద్యం, ప్రత్యేక వైద్య విభాగాలు అందుబాటులో ఉండటంతో ప్రజలకు ప్రయాణ భాదలు, ఖర్చులు తగ్గనున్నాయి.

### త్వరితంగా నిర్మాణం - త్వరలో ప్రారంభం

100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను యథాశీఘ్రం పూర్తి చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు, నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఇప్పటికే సిద్ధమయ్యాయి. ఈ ఆసుపత్రిని 2025 నాటికి ప్రజలకు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

### నాయకత్వానికి మారుపత్రిమ పొంగులేటి

ప్రజా సంక్షేమమే అసలైన పాలన అనే సిద్ధాంతాన్ని అమలు చేస్తూ, మంత్రి పొంగులేటి నియోజకవర్గ అభివృద్ధికి నడుం బిగించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, పాలేరు ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచారు. నియోజకవర్గ అభివృద్ధిలో మంత్రి తీసుకున్న అనేక నిర్ణయాలు ఇప్పటికే ప్రజలకు లాభం చేకూర్చాయి. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలను మెరుగుపరిచే దిశగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు పాలేరు భవిష్యత్తును మార్చబోతున్నాయి. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కూడా ఈ క్రమంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా మారింది.




### పాలేరు అభివృద్ధికి ఇది కొత్త శకం

100 పడకల ఆసుపత్రి మంజూరు పాలేరు అభివృద్ధి దిశగా మరో పెద్ద ముందడుగుగా నిలిచింది. వైద్య రంగంలో సరికొత్త మార్పులకు నాంది పలుకుతూ, పాలేరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించబోతోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో పాలేరు అభివృద్ధి కొత్త శిఖరాలు అధిరోహిస్తోంది. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చే దిశగా ముందుకు సాగుతున్న పాలనలో, ఈ ఆసుపత్రి మరో మైలురాయిగా నిలవనుంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలేరు మరింత అభివృద్ధి చెందాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

FOLLOW: @ANNTELUGU
2-3-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పొన్నెకల్‌లో విషాదం

## ఢీ షో డాన్సర్ మోసం - ఐదేళ్ల సహజీవనానికి అవమాన ముగింపు

- ప్రేమించి మోసం చేసిన ప్రియుడు - ప్రాణాలు తీసుకున్న ప్రేమికురాలు
- నూతన పెళ్లి వార్తతో కన్నీరు మిగిల్చిన విషాదాంతం
- ఆత్మహత్యకు దారితీసిన అవిశ్వాసం - సమాజం కళ్లుతెరవాల్సిన సమయం
- ప్రేమ అంటే బాధ్యతా? లేక వినోదమా?

**ఖమ్మం - మహా:** ప్రేమ అంకితభావానికి, నమ్మకానికి సంకేతం. కానీ, ఈరోజుల్లో కొన్ని ప్రేమ కథలు మోసానికి, వంచనకు మారుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లో చోటుచేసుకున్న విషాదం మనల్ని మేల్కొల్పాల్సిన ఘటన. ఐదేళ్లుగా ప్రేమించి, సహజీవనం చేసిన యువతి తన ప్రియుడు మోసం చేశాడని తెలుసుకొని ఆత్మహత్య చేసుకుంది. నిన్నటి వరకు కలల జీవితం గడిపిన యువతి, ఒక్కరోజులో ప్రాణాలు వదిలింది. ఇది కేవలం వ్యక్తిగత విషాదమా? లేక, సమాజంలో మారుతున్న ప్రేమ, విశ్వాస విలువలపై మేల్కొలుపు కావాలా?

### ఢీ షో డాన్సర్ మోసం - ప్రాణాలను తీసిన ప్రేమ

ఖమ్మం నగరంలోని బ్యాంక్ కాలనీకి చెందిన కావ్యకళ్యాణి(24), డాన్సర్ అభిలాష్ ను ప్రేమించింది. ఐదేళ్లుగా అతనితో సహజీవనం చేసింది. కానీ, ప్రేమ నాటకమని తెలియని ఆమె చివరికి ప్రాణాలే అర్పించుకుంది. అభిలాష్ తనను పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చినా, చివరకు మరో యువతిని వివాహం చేసుకునేందుకు సిద్ధమయ్యాడని తెలిసి తీవ్ర మానసిక వేదనకు గురైంది.

### ఆఖరి సందేశం - ప్రేమలో మోసపోయిన ఆవేదన

"నువ్వు నాపై ప్రేమ చూపించి, నన్ను వదిలేస్తావంటే నేనెక్కడ వెళ్లాలి? నాతో పాటు బ్రతకాలి అన్న నువ్వే, ఇంకో అమ్మాయిని పెళ్లి చేసుకుంటున్నావంటే నా జీవితం ఎలాంటి అర్థం?" – కావ్య తన సెల్ఫీ మెసేజ్ లో ఈ మాటలు రాసి, అనంతరం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సందేశం, మానవ సంబంధాల విలువ క్షీణించిన సమాజానికి అద్దం పడుతోంది. ఐదేళ్లుగా ప్రేమించి, పెళ్లి కోసం ఎదురు చూసిన కావ్యకు, అభిలాష్ నూతన వివాహ ప్రయత్నం ఊహించని షాక్ ఇచ్చింది. నమ్మకాన్ని చించివేసిన ఈ సంఘటన ఆమెను బలవన్మరణానికి దారితీసింది.

### కుటుంబ సభ్యుల గుండెచప్పుడు

కావ్య మరణ వార్త తెలిసిన ఆమె కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. "మన బిడ్డను మోసం చేసి, ప్రేమ పేరుతో వంచించి, చివరికి చావుకు కారణమైన అభిలాష్ పై కఠిన చర్యలు తీసుకోవాలి" అని వేడుకుంటున్నారు. ప్రేమ పేరుతో మోసం చేసే వారిపై చట్టపరంగా కఠిన శిక్షలు ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

### సమాజం కళ్లుతెరవాల్సిన సమయం

ఇలాంటి ఘటనలు మన సమాజంలో ప్రేమ అనేది నిజంగా విలువదాయకమా? లేక, కేవలం వినోదమా? అనే ప్రశ్నలను తెస్తున్నాయి. ప్రేమలో నమ్మకాన్ని వదిలి, మోసాన్ని అంగీకరించే ఈ తరం భవిష్యత్తు ఏమిటి? విశ్వాసాన్ని వదులుకుని, కోరికలపై ప్రేమను నిర్మించుకునే మనస్తత్వం ఎన్ని కుటుంబాలను నాశనం చేస్తోంది?



### పోలీసుల విచారణ

**పోలీసులు ఈ ఘటనపై విచారణ ప్రారంభించారు. అభిలాష్ పై కేసు నమోదు చేసి, అతని కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు. మృతురాలి సెల్ఫీ మెసేజ్ ఆధారంగా, నిజమైన కారణాలను వెలికితీసేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.**

### ప్రేమ అంటే బాధ్యతా? లేక వినోదమా?

**ప్రేమను బాధ్యతగా చూసే వాళ్లే నిజమైన ప్రేమికులు. ప్రేమ పేరుతో మోసం చేసి, బాధ్యత లేకుండా ప్రవర్తించే స్వార్థపరుల వల్ల ఎంతో మంది యువతుల జీవితాలు నాశనమవుతున్నాయి. ప్రతి ఒక్కరు ప్రేమలోకి అడుగుపెట్టేముందు, అది ఒక్కోరి జీవితాన్ని, భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని గుర్తించాలి.**

# విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల

**మహా భద్రాచలం:** గిరిజన విద్యార్థినీ విద్యార్థుల చక్కటి చదువు, మెనూ ప్రకారం భోజనంతోపాటు వారి వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా సంబంధిత హెచ్ఎం వార్డెన్ మరియు ఏఎన్ఎంలు సమన్వయంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని హెచ్ఎం వార్డెన్ మరియు ఏఎన్ఎం లకు గిరిజన సంక్షేమ శాఖలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యం పై తీసుకోవలసిన చర్యలపై ఒకరోజు నిర్వహించిన వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు 24 గంటలు వారు పనిచేస్తున్న చోట ఉండి ప్రతిరోజు పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, అనారోగ్యానికి గురి అయిన పిల్లలను వేరేచోట ఉంచి వైద్య పరీక్షలు చేయించాలని, పిల్లల యొక్క వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేయాలని, అలాగే పాఠశాలల్లో ఉన్న సిక్ రూమ్ శుభ్రంగా ఉండేలా చూడాలని, అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులను దగ్గర్లోని పీహెచ్సీ కి తీసుకెళ్లి వైద్యం చేయించాలని, విద్యార్థికి అనారోగ్యం తీవ్రంగా ఉంటే ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించాలని ఈ విషయాన్ని హెచ్ఎం ద్వారా పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. మీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉండే డాక్టర్లతో, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెచ్ఈఓ లతో కోఆర్డినేషన్ లో ఉంటూ ప్రతినెల విద్యార్థులకు వైద్యానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయించాలని, పాఠశాలల్లో ఉండే విద్యార్థిని




విద్యార్థులకు సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని, కిషోర బాల బాలికలకు అవసరమైన కౌన్సిలింగ్ మహిళా డాక్టర్లచే ఏర్పాటు చేయించాలని అన్నారు. సిక్ రూమ్ లో తగినంత గాలి వెలుతురు ప్రసరించేలా చూడాలని, ఉపయోగించిన బెడ్లు, బెడ్ షీట్స్ బ్లాంకెట్స్ పిల్లో కవర్స్ మార్పించి ఉతికించి శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించేలా చూసి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి దుస్తులు రోజు మార్చుకునేలా చూడాలని, పాఠశాలల్లో శుభ్రమైన మంచినీరు ఎప్పుడూ గదిలో అందుబాటు ఉండేలా చూసి, సిక్ ఉన్న విద్యార్థులు సాత్వికంగా ఆహారం తీసుకొని సమయానుకూలంగా మందులు వేసుకొనేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు మణెమ్మ, విజయలక్ష్మి, ఏ సీఎంవో రమణయ్య, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, హెల్త్ కమాండ్ సెంటర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్వో చైతన్య, ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్లు, పీహెచ్సీ డాక్టర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# తుమ్ చౌదరి అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచులు

**కొత్తగూడెం, మార్చి 01 మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్ చౌదరి జన్మదిన వేడుకలు సందర్భంగా మాజీ సర్పంచులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం లక్ష్మీదేవి పల్లి మండలం లోతువాగు తుమ్ చౌదరి నివాసం దగ్గర ఏర్పాటు చేసిన అభినంద సభలో సాటివారిగూడెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పునేం సంధ్య , లక్ష్మీదేవి పల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తాటి పద్మ , సంజయ్ నగర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య పద్మలు కాంగ్రెస్ నాయకులు తుమ్ చౌదరి జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ జ్ఞాపిక బహుమతిని అందించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో



కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు చౌదరి అన్న కృశించారని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.

# ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ప్రతిభ

**ఖమ్మం, మార్చి 1, మహా:** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు 61 మంది జోనల్ లెవెల్ గోల్డ్ మెడల్స్ 40 సాధించారని, జోనల్ లెవెల్ బ్రాంజ్ మెడల్స్ 8 మంది విద్యార్థులు, స్కూల్ లెవెల్ గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెలెన్స్ 8 మంది విద్యార్థులు సొంతం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను శనివారం అందజేశారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు ఒలంపియాడ్ , క్రీడా, సాంస్కృతిక ,



ప్రతిభాపాటవ పోటీలలో తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# విద్యార్థుల చావు కేకలు

- తీవ్ర మానసిక వేదనకు గురౌతున్న విద్యార్థులు
- తల్లిదండ్రుల గోస పట్టేదెవ్వరికి
- ఫీజుల భారం...వేధింపుల గోరం
- చదువుల తల్లి వడిలో వేధింపుల మరణాలు ఆగేదెన్నడో..?




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 01 మహా :** ప్రవేట్ కాలేజీల వేధింపులు భరించలేక విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై బలవన్మరణానికి , ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేకం చోటు చేసుకుంటున్నాయి. అడ్డుఅదుపు లేకుండా ప్రవేట్ కాలేజీల అధిక వసూళ్ల తో పాటు పరిమితికి మించి చదువులు చెప్పే యాజమాన్యం తీరు విద్యార్థుల ప్రాణాలమీదుకు తెస్తుంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో ప్రవేట్ కాలేజీలలో చదివే విద్యార్థుల చావు కేకలు కలకలం రేపుతోంది. ప్రముఖ ప్రవేట్ స్కూల్స్, ప్రవేట్ కాలేజీలలో చదివే విద్యార్థులు ఆత్మహత్యలకు అధిక ఒత్తిడి , అధిక ఫీజుల వేధింపులే కారణం కావడం గమనార్హం. తమ పిల్లల భవిష్యత్ బాగుండాలని అనుకునే తల్లిదండ్రులకు ఇలాంటి చావు కేకల ఘటనలు ఎదురవ్వడం కడుపుకోతగా మిగిలిపోతుంది. ప్రవేట్ కళాశాలల తీరుపై జిల్లా యంత్రాంగం సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఇంటర్ బోర్డ్ నిబంధనలకు విరుద్ధంగా కాలేజీలు నడపడం ఇక్కడ సదామములే అన్నట్లుగా కనిపిస్తుంది. ఇంటర్ విద్యతో పాటు నీట్ , ఐ.ఐ.టి , గ్రూప్స్ లకు ప్రత్యేక క్లాస్ లు చెప్పుతామని లెక్కకుమించి పబ్లిసిటీలు చేయడంతో మధ్యతరగతి ,పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ మెరుగు పడాలని ఆశపడుతూ ప్రవేట్ కాలేజిల వలలో చిక్కుతు ఆకర్షితులవుతున్నారు. కాలేజీలో చేరే ముందే సగం ఫీజు చెల్లించాలని మిగతా ఫీజు కొద్ది గడువులోనే చెల్లించాలని నిబంధనలు పెడుతూ కాలేజి యాజమాన్యం చెప్పినట్లుగా ఫీజులు చెల్లించని యెడల విద్యార్థులు కాలేజీకి రావొద్దని క్లాస్ రూములలో అవమనపరచడం , వాట్సాప్ గ్రూప్ లలో మెస్సేజులు పెడుతూ అనేక మానసిక వేధింపులకు గురిచేయడం వలన విద్యార్థుల మరణాలకు తావిస్తోంది. తమ కాలేజీలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని నమ్మబలికి అత్యధిక మార్కులు వచ్చేలా చదివిస్తమని సమయానికి మించి క్లాసులు నడుపుతూ కాలేజీలో విద్యార్థులను బలిపశువులుగా మారుస్తున్న పరిస్థితులు ప్రవేట్ కళాశాలలో కనిపిస్తున్నాయి.

## ఫీజుల వసూళ్లు అధికం - విద్యార్థుల సౌకర్యాలు శూన్యం

విద్యార్థుల బంగారు భవిష్యత్తు గ్యారెంటీ అంటూ చదువుల ముసుగులో ప్రవేట్ పాఠశాల యాజమాన్యం పలురకాల పుస్తకాల తో ప్రత్యేకమైన స్కూల్ డ్రెస్సులు , బస్సు ఛార్జీలు పేర విద్యార్థి తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు ఏర్పాటు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. బస్సులకు అద్దాలు లేకుండా పరదాలు అడ్డుగా పాఠశాల బస్సులు బహిరంగంగా నడుపుతున్నప్పటికి ప్రశించే అధికారి లేకపోవడం గమనార్హం. విద్యార్థులకు ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే అయ్యో పాపం అంటూ సర్దుబాటు చేసే అధికార యంత్రాంగానికి నిబంధనలకు విరుద్ధంగా నడిచే పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులకై ఏర్పాటు చేసిన ప్రవేట్ బస్సుల సౌకర్యాలు శూన్యంగా కనిపించడంతో ప్రశ్నించిన విలేకరిపై విరుచుకుపడిన దాఖలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది. మా పాఠశాల బస్సుల తీరుపై ప్రశ్నిస్తావ ని అంతు చూస్తా అంటూ ప్రవేట్ పాఠశాల బాస్ విచక్షణ కోల్పయి విలేఖరిని దూషించిన పరిస్థితులు చూస్తుంటే ప్రవేట్ పాఠశాలకు అధికార యంత్రాంగం మద్దతు ఎంత మేరకు ఉన్నదో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదనిపిస్తుంది. ప్రవేట్ పాఠశాలల తీరు ఇదే ధోరణిలో కొనసాగితే విద్యార్థుల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆటవిడుపు స్థలాలు కూడ సరిగా లేని పాఠశాలలను తొలగించి ప్రవేట్ దోపిడీలకు అరికట్టాలని విద్యార్థి తల్లిదండ్రులు భావిస్తున్నారు.

# పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి




## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం , మార్చి 01 మహా:** జిల్లా వ్యాప్తం గా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలు అయినా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పంచాయతీ, నీటిపారుదల మరియు రెవెన్యూ శాఖ ల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు ఆయా శాఖల సిబ్బంది కి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటి నీకోసం ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ ల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వనరులు బఫర్ జోన్ , ఎఫ్ టి ఏ లలో ఉండవద్దన్నారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్ ను గుర్తించాల న్నారు. అధికారులు అందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు వారాల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్డివోలు మధు, దామోదర్ రావు ను ఆదేశించారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల 30నిమిషాల వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## ఇళ్ల నిర్మాణాలు చేపట్టండి గృహనిర్మాణశాఖ శ్రీనివాస్

**నేలకొండపల్లి, మార్చి 1 మహా:** జిల్లాలో గృహ నిర్మాణాలను వెంటనే చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీ.శ్రీనివాస్ సూచించారు. మండలం లోని కొంగర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్దిదారులతో శనివారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. ప్రభుత్వం రూపొందించిన నమూనా ప్రకారమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. తొలి విడతలో పూర్తిగా ఇళ్లు లేని వారికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇవ్వనున్న రూ. 5 లక్షలను దశల వారీగా లబ్దిదారులకు చెల్లిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, .పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, మార్కెట్ కమిటి డైరెక్టర్ అచ్చయ్య తదితరులు పాలోన్నారు.

## ఖమ్మం ఎన్పీడీసీఎల్‌లో కీలక మార్పులు

**ఖమ్మం-మహా:** ఖమ్మం జిల్లా ఎన్పీడీసీఎల్ పర్యవేక్షణ ఇంజనీర్ (ఎస్.ఈ.) గా ఈ. శ్రీనివాసాచారి ని నియమిస్తూ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి అధికారిక ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ఎస్.ఈ. హోదాలో ఉన్న ఏ. సురేందర్ ని వరంగల్ కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన త్వరలోనే కొత్త హోదాలో బాధ్యతలు స్వీకరించనున్నారు.శ్రీనివాసాచారి గతంలో ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖలో పలు హోదాల్లో సేవలు అందించారు. అనుభవం కలిగిన అధికారి కావడంతో విద్యుత్ సరఫరా, నిర్వహణ, వినియోగదారుల సేవల మెరుగుదల కోసం పలు సంస్కరణలు తీసుకురావచ్చని భావిస్తున్నారు. ఈ మార్పులతో ఖమ్మం జిల్లాలో విద్యుత్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.



# ఆస్తిపన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సాధించాలి

## పన్ను వసూళ్లలో శరవేగం అవసరం... మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య

**ఖమ్మం -మహా:** ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, ఇంటి పన్ను, నీటి పన్ను వసూళ్లను శతకోటి శాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య అధికారులను ఆదేశించారు. బిల్ కలెక్టర్‌లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు.

### గడువు తక్కువ - లక్ష్యం భారీ

ఇంకా 30 రోజులు మాత్రమే గడువు ఉన్నందున, మార్చి 31వ తేదీ నాటికి లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. వసూళు వేగవంతం చేసేందుకు వార్డు వారీగా ప్రత్యేక పథకాలను రూపొందించాలని సూచించారు.

### బకాయిదారులపై కఠిన చర్యలు

పెద్ద మొత్తంలో బకాయిలున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించబడింది. రెడ్ నోటీసులు జారీ చేయడమే కాకుండా, అవసరమైతే ఆస్తులను సీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. మొత్తంగా 36 కోట్ల లక్ష్యంతో ముందుకెళు ఉండగా, ఇప్పటివరకు 22 కోట్లు మాత్రమే వసూలైనట్లు వెల్లడించారు.

### ప్రచారంతో అవగాహన-సదుపాయాల కల్పన

ప్రజలకు అవగాహన కల్పించేందుకు మున్సిపల్ విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పన్ను చెల్లింపును ప్రోత్సహించేందుకు ప్రతి వార్డులో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆటోలు, మైకులు ఉపయోగించి ప్రజలకు పన్ను చెల్లింపుపై ప్రచారం నిర్వహిస్తున్నారు.




### ఆదివారం ప్రత్యేక కౌంటర్

పన్ను చెల్లింపుదారుల సౌలభ్యం కోసం రేపు ఆదివారం ప్రత్యేక కౌంటర్‌ను మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఇంటిపన్ను, నీటి పన్నును చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

### సమస్యల పరిష్కారానికి రెవెన్యూ మేళా

పన్ను చెల్లింపులో సమస్యలు ఎదుర్కొంటున్నవారి కోసం రెవెన్యూ మేళా నిర్వహించనున్నారు. అందులో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారుల వెల్లడి. ఎవరైనా తమ సమస్యలను పరిష్కరించుకోవాలనుకుంటే రెవెన్యూ మేళాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

**కారేపల్లి, మహా:** ఇబ్రహింపట్నం లోయపల్లిలో బంజరా ఆరాధ్యదేవతల్కైన సేవాలాల్ మహారాజ్, మేరమా యాడి విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులకు వెంటనే గుర్తించి శిక్షించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుఅజ్మీర సుశీల బాయి డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లిలో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ సమావేశంలో సుశీలబాయి మాట్లాడుతూ సమాజంలో విధ్వేషాలు నింపటానికి, అలజడి సృష్టించటానికి దుండగులు కుట్రలు పన్నుతున్నారన్నారని విమర్శించారు. విగ్రహాలు ధ్వంసం చేసిన వ్యక్తులకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టాలని, విగ్రాహాలను అదే ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. ఈసంఘటనపై



ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బంజారాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ కారేపల్లి మండల అధ్యక్షుడు అంగోత్ రవి నాయక్ ( ఠాగూర్ నాయక్), నాయకులు బానోత్ శంకర్ నాయక్, బానోత్ దేవ్‌సింగ్ నాయక్, భూక్యా రంజిత్ నాయక్, హట్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు,

## పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**ఖమ్మం, మార్చి -01:మహా:** ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను మార్చి నెలాఖరు లోగా స్క్రూటినీ పూర్తి చేసి పరిష్కరించేలా చూడాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఎల్.ఆర్.ఎస్. పై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందంలో నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్, సంబంధిత అధికారులు ఉండాలని అన్నారు. మండలంలో అవసరమైన మేర లాగిన్ అందించడం జరుగుతుందని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ ఎన్ని దరఖాస్తులు స్క్రూటినీ జరుగుతుందో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు.




## ఎన్కౌంటర్లో ఇద్దరు మావోలు హతం

**మహా భద్రాచలం:** ఛత్తీస్ ఘడ్ సుకుమా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పులలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. శుక్రవారం నుండి అడవులను గాలిస్తున్న భద్రతా బలగాలకు శనివారం ఉదయం మావోలు తారసపడటంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయు. ఇంకా ఎదురు కాల్పులు కొనసాగుతుండగా... మృతులు సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థుల ప్రదర్శనలు

**ఖమ్మం, మార్చ్ 01, మహా:** ఖమ్మం జమ్మిబండ నారాయణ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు వివిధ సబ్జెక్టులలో ప్రాజెక్టులు ఉపాధ్యాయులను , తల్లిదండ్రులను ఎంతో ఆకర్షించుకున్నాయి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ పాల్గొని తిలకించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోని , శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకుని , పరిశోధనాత్మక ధోరణిలో నడవాలని సూచించారు . చిన్నారుల మేధస్సు నుంచి ఆవిష్కృతమైన రకరకాల ప్రదర్శనలు నూతన ఆలోచనలకు నాంది పలకాలని కోరారు . ఏజీఎం రాంకి ఈ ప్రదర్శనలో సోలార్ సిస్టం ఒక చిన్న పాటి మ్యూజియం అందరినీ ఆకట్టుకునే విధంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి , జెడ్ సి ఓ ప్రవీణ్ , చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద , కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ , ప్రిన్సిపల్ రేఖ , ఎఒ నరసింహారావు , ఉపాధ్యాయులు , తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయండి

**కూసుమంచి , మహా:** మార్చి 3 న జరిగే మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. కూసుమంచి మండలం యడవల్లి పద్మారెడ్డి భవనంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సమావేశం రచ్చా నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మిర్చి పంటకు మద్దతు ధర లభించక రైతులు ఆవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వారి వ్యథను అర్థం చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని, నాఫెడ్ మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధరగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ డిమాండ్ సాధనకై ఈ నెల మూడో తారీఖున ఖమ్మం కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగు మహాధర్నా కార్యక్రమాన్ని రైతులంతా కదిలి వచ్చిజయప్రదం చేయాలని కోరారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను అర్హులైన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా పార్టీలకతీతంగా సక్రమంగా అమలు అమలు చేయాలని, లేనియెడల రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు, అలాగే డివిజన్లో ఉన్న కార్యకర్తలు ప్రజలు స్థానిక సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.



FOLLOW: @ANNTELUGU
2-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో టీఆర్ఎస్ సత్తా చూపుదాం



**కారేపల్లి ,మహా:** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చూపుదామని మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ అన్నారు శనివారం కారేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, అధికారం చేపట్టగానే దాని అమలు చేయడంలో విఫలం అయిందని అన్నారు. అధికారంలోకి వచ్చి, సంవత్సరం పూర్తయినా, ఇచ్చిన ఏ హామీలను కూడా నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆయన అన్నారు రాబోయే బడ్జెట్ సమావేశంలో నిరుద్యోగుల పై ప్రత్యేకంగా చర్చించి, బడ్జెట్ కేటాయింపులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లో కనీసం మందులు కూడా పంపిణీ చేయలేని దుస్థితి ఉందన్నారు. ఇక ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ లో ఫీజుల వసూళ్లపై ప్రభుత్వ నియంత్రణ లేదని అన్నారు.

## విద్య ను బలోపేతం చేస్తున్న ప్రభుత్వం




**నేలకొండపల్లి, మార్చి 1 మహా :** విద్య ను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు బోయిన వేణు పేర్కొన్నారు. మండలం లోని రాయ ంగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం వీడ్కోలు సమావేశం ను నిర్వహించారు. ఆయన మాట్లాడారు... ప్రవేట్ కు దీటుగా ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు శ్రమించాలని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలతో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్య కు పెద్దపీట వేస్తుందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారుపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు నాగార్జున్, పురుషోత్తమ్, సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ పతానపు నాగయ్య, గ్రామ పెద్దలు నంబూరి నరేష్, వీరబాబు పాల్గొన్నారు.

## మాదిగ అమరులకు ఘన నివాళి



**ఏన్కూర్, మార్చ్ 01, మహా:** మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ శనివాంం నాడు ఏన్కూర్ లో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మాదిగ జాతి భవిష్యత్తుపై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని మాదిగ వీరుల మరణం లేదు జగతి ఉన్నత కాలం సజీవంగా జీవించి ఉంటారని అమరుల ఆశయ సాధన కోసం మందా కృష్ణ మాదిగ గారి సారథ్యంలో జరిగే ప్రతి పోరుకు మాదిగలు సమసిద్ధమై ఉండాలని లక్ష డప్పుల వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగల సిద్ధమై ఉండాలని మాదిగల విజయం అమరులకు అంకితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దామెర్ల వీరయ్య మాదిగ, మహిళా అధ్యక్షురాలు దామెర్ల కరుణ మాదిగ, అయోధ్యమాదిగ తగరంనాగేశ్వరావు మాదిగ, విసనపల్లి నరసింహారావు మాదిగ, విసనపల్లి గోపి మాదిగ, విసన పల్లి మనోహర్ మాదిగ, దామెర్ల నరేష్ మాదిగ,దామెర్ల ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు.

## పోలంపల్లిలో వాలీబాల్ పోటీలు ప్రారంభం



**కారేపల్లి, మహా:** ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి వాల్ బాల్ పోటీలు శనివారం కారేపల్లి మండలం పోలం పల్లిలో ప్రారంభించారు. పోలంపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను కోయదొరలు జబ్బ కృష్ణ, ఈసం సీతారాములు ప్రారంభించారు. పోటీలు ఉత్సహ భరితంగా ప్రారంభమై నాయి. ఈసందర్బంగా పెద్దలు మాట్లాడు తూ యువకులు స్నేహ భావంతో మెలుగుతూ తోటి వారికి సాయం అందించాలన్నారు. యువకులు గ్రామంలో సమాజ సేవకు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కల్తీ పఅథ్వీరాజ్, జబ్బ శివరాం, మంజు, మూతి కోటేశ్వరరావు, అలెం వెంకటేశ్వర్లు, భద్రమ్మ, సీత, వెంకటలక్ష్మి, కల్తి సతీష్, వాసం కిషోర్, ఈసం వేణు, హెచ్ఎం సుందరయ్య, పీడీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



**గర్భిణుల భవిష్యత్తుతో చెలగాటం**

**లింగ నిర్ధారణ గుట్టురట్టు - ఖమ్మం జిల్లాలో ముఠా అరెస్టు**

**ఊరూరా తిరిగి టెస్టులు - రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ముగ్గురు**

# స్కానింగ్ ముఠా కలకలం

**చింతకాని %-% మహా:** చట్టపరంగా నిషేధితమైన లింగ నిర్ధారణ పరీక్షలను ఖమ్మం జిల్లాలో ఓ ముఠా మోసపూరితంగా నిర్వహిస్తూ లక్షల్లో డబ్బు దండుకుంది ప్రభుత్వాలు కఠిన నిబంధనలతో లింగ నిర్ధారణ పరీక్షలపై నిషేధం విధించినా, అక్రమంగా టెస్టులు నిర్వహిస్తూ గర్భిణులను మోసం చేసిన ముఠాను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు ఖమ్మం నగర శివారు ప్రాంతాల్లో కారులో స్కానింగ్ యంత్రాన్ని అమర్చి, ఊరూరా తిరుగుతూ గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా నిర్వాకంపై సమాచారం అందుకున్న పోలీసులు పక్కా సమాచారం ఆధారంగా దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు

### మూడు జిల్లాల్లో కార్యకలాపాలు

**- గర్భిణులకు మోసం**

దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ ముఠా గడచిన ఐదు నెలలుగా ఖమ్మం, మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లెందు పరిధిలో తమ కార్యకలాపాలు సాగించింది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం చేసి, గర్భిణులను మోసం చేసింది హాస్పిటల్‌కి వెళ్లాల్సిన అవసరం లేదని, ఇంటివద్దనే టెస్ట్ చేయగలమని నమ్మబలికే వారుఈ ముఠాలో ఇద్దరు ఆర్ఎంపీ డాక్టర్లు, ఒక మహిళ సభ్యురాలు ఉన్నారు నిందితులు: ఆర్ఎంపీ చారి ఖమ్మం రూరల్ బల్లేపల్లికి చెందిన వ్యక్తి ఆర్ఎంపీ మనోజ్ చింతకాని మండలం కొరుమూరుకు చెందిన వ్యక్తి కాత్యాయని - ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అల్లిపురానికి చెందిన మహిళ ఇద్దరు ఆర్ఎంపీలు గర్భిణులను కనుగొని, వారిని ఒప్పించి, కాత్యాయని స్కానింగ్ పరీక్ష నిర్వహించేది టెస్ట్ పూర్తయిన వెంటనే కంప్యూటర్ స్క్రీన్‌లో ఫలితం చూపించి, గర్భస్థ శిశు వు ఆడా మగా అనేది వెల్లడించేవారు గర్భిణులు లింగ నిర్ధారణ కోసం ముందుగా డబ్బు చెల్లించాల్సిందేనని నిబంధన పెట్టుకున్నారు

### కారులో స్కానింగ్ మెషీన్ -ఊరూరా టెస్టులు

నిందితులు ప్రత్యేకంగా ఒక కారును సిద్ధం చేసుకుని, అందులో స్కానింగ్ యంత్రాన్ని అమర్చారు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో తిరుగుతూ గర్భిణులకు టెస్టులు చేసేవారు కారును గ్రామ చివరకు లేదా ఏకాంత ప్రదేశానికి తీసుకెళ్లి, అక్కడే స్కానింగ్ నిర్వహించి, కంప్యూటర్‌లో బిడ్డ లింగాన్ని చూపించేవారు ఒక్కో టెస్టుకు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు వసూలు చేసేవారు

### రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ నిందితులు

తాజాగా ఓ ప్రభుత్వ వైద్యుడు పోలీసులకు ఈ ముఠా కార్యకలాపాల గురించి సమాచారం అందించాడు వెంటనే పోలీసులు గూఢచర్యం నిర్వహించి, ఖమ్మం శివారు చింతకాని మండలం లో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు నిర్ధారించారు పోలీసులు దాడి చేసిన సమయానికి ఇద్దరు గర్భిణుల స్కానింగ్ పూర్తయింది నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు

### నిందితులకు కఠిన శిక్షలు తప్పవా?

పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరం ఈ కేసులో నిందితులపై సెక్షన్ 3ఏ, 6, 23 కింద కేసులు నమోదు అయ్యే అవకాశం ఉంది కనీసం మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది ఈ ముఠా వెనుక మరికొందరా? డాక్టర్లు, ప్రయివేట్ స్కానింగ్ సెంటర్లతో లింకులున్నాయా? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది